కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- చిన్న గూడూరు, మరిపెడలో పర్యటన
- పాఠశాలలు, పీహెచ్‌సీలో సమస్యలపై ఆరా

కేజీబీవీలో విద్యార్థినుల ప్రతిభా సామర్థ్యాలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మరిపెడ పీహెచ్‌సీలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీస్తూ..

చిన్నగూడూరు/మరిపెడ, సెప్టెంబర్ 20: కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ శుక్రవారం జిల్లాలోని చిన్నగూడూరు మండల కేంద్రం, మరిపెడ మున్సిపల్ కేంద్రంలో పాఠశాలలు, పీహెచ్‌సీలను ఆకస్మిక తనిఖీలు చేశారు. చిన్నగూడూరు కేజీబీవీలో విద్యార్థినుల ప్రతిభా సామర్థ్యాలను పరిశీలించారు. తమ సంఖ్యకు సరిపడ టాయిలెట్స్ లేవని, ఉన్నవాటికి డోర్స్ సరిగా లేవని విద్యార్థినులు కలెక్టర్‌కు తెలియజేశారు. కేజీబీవీ, ఎస్టీ హాస్టళ్లలో వార్డెన్, ఎస్ఓ అందుబాటులో లేకపోవడంతో సిబ్బందిని ఆరా తీశారు. చిన్నగూడూరు-ఉగ్గంపల్లి రహదారిలో ముంపునకు గురై తెగిన రోడ్డు, ఆకేరువాగు వద్ద గంగమ్మ ఆలయాలను పరిశీలించారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని కేజీబీవీ, గిరిజన ఆశ్రమపాఠశాల, ఆరోగ్య కేంద్రా న్ని ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతోపాటు మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో విధిగా పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందించాలన్నారు. మరిపెడ పట్టణంలో శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలన్నారు. నీజనల్ వ్యాధుల నివారణకు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కేజీబీవీలో స్వయంపరిపాలన దినోత్సవంలో టీచర్లుగా వ్యవహరిస్తున్న విద్యార్థులతో మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తొర్రూర్ ఆర్డీవో నరసింహారావు, చిన్నగూడూరు తహసీల్దార్ మహబూబ్‌అలీ, ఎంపీడీవో రామారావు పాల్గొన్నారు.

టీచర్ల వివరాలపై ఇన్‌చార్జి ఎంఈవో ఆరా

- గంట్లకుంటలో పాఠశాల సందర్శన
- 'నమస్తే' కథనానికి స్పందన

టీచర్ల వివరాలను అడిగి తెలుసుకుంటున్న ఇన్‌చార్జి ఎంఈవో రాము

పెద్దవంగర, సెప్టెంబర్ 20: మండలంలోని గంట్లకుంట పాఠశాలను ఇన్‌చార్జి ఎంఈవో జీ రాము శుక్రవారం సందర్శించారు. 'ఐదుగురున్నా.. ఒక్కరే హాజరు' శీర్షికన నమస్తే తెలంగాణలో ప్రచురితమైన కథనంపై డీఈఓ స్పందించారు. ఆయన ఆదేశాలమేరకు ఇన్‌చార్జి ఎంఈవో సందర్శించి పాఠశాలలో ఉపాధ్యాయుల వివరాలను సేకరించారు. డీఈవోకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు. సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సీఆర్పీ సంతోష్ పాల్గొన్నారు. కాగా, అవుతాపురం, పోచంపల్లి, పెద్దవంగర ప్రాథమిక పాఠశాలలు, కేజీబీవీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల సామర్థ్యాన్ని, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, చదువుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని సూచించారు. హెచ్ఎంలు, కేజీబీవీ ఎస్‌వో స్రవంతి, సీఆర్పీ సంతోష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ బడిలోనే అంగన్‌వాడీ కేంద్రం

బొమ్మకల్లు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం-2పై ఎంపీడీవో

అంగన్‌వాడీ టీచర్‌తో మాట్లాడుతున్న ఎంపీడీవో వేణుమాధవ్

పెద్దవంగర, సెప్టెంబర్ 20: మండలంలోని బొమ్మకల్లులో అంగన్‌వాడీ కేంద్రం-2ను మార్చే సమస్యపై ఎంపీడీవో బీ వేణుమాధవ్ శుక్రవారం విచారణ చేపట్టారు. అంగన్‌వాడీ కేంద్రం-2 స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతోంది. పాత జీపీ భవనం ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాలకు కేటాయించారు. అందులోకి అంగన్‌వాడీ కేంద్రాన్ని మార్చాలని అంగన్‌వాడీ టీచర్ సమస్య సృష్టించడంతో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శోభ ఆధ్వర్యంలో ఎంపీడీవో సందర్శించారు. సమస్యలు సృష్టించకుండా పాఠశాలలోనే కొనసాగించాలని, లేకుంటే కలెక్టర్‌కు రిపోర్ట్ పెడతానని ఎంపీడీవో అంగన్‌వాడీ టీచర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి సురేందర్, పల్లెదవాఖాన వైద్యుడు అనిల్ పాల్గొన్నారు.

ఇనుగుర్తి: సాయిచంద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు

సాయిచంద్ ఆశయాలను కొనసాగించాలి

ఇనుగుర్తి/నెల్లికుదురు, సెప్టెంబర్ 20: తెలంగాణ ఉద్యమ కళాకారుడు సాయిచంద్ ఆశయాలను కొనసాగించాలని ఇనుగుర్తి గ్రామ మాలమహానాడు అధ్యక్షుడు నాగెల్లి సుధీర్ అన్నారు. శుక్రవారం సాయిచంద్ 40వ జయంతి వేడుకలను ఇనుగుర్తి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సాయిచంద్ ఆటపాటలతో తెలంగాణకు తన జీవితాన్ని ధారపోశాడని కొనియాడారు. మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, గండు నాగన్న, పింగిలి శ్రీనివాస్, పప్పుల వెంకన్న, బెతమల్ల మనోజ్, గాయకుడు మురళి పాల్గొన్నారు. నెల్లికుదురులోని అంబేద్కర్ సెంటర్‌లో సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మాలమహానాడు మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్, జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్, బాణాల సంజీవ, రమేశ్, వెంకన్న, యాకుబ్, ఉప్పలయ్య, ఏలియ, అనిల్, శ్రీను, నరేశ్ పాల్గొన్నారు.

బుద్ధిస్ట్ సొసైటీ బలోపేతానికి కృషి చేయాలి

డోర్నకల్, సెప్టెంబర్ 20: బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బలోపేతానికి కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు మాణిక్య రాజు అన్నారు. శుక్రవారం డోర్నకల్‌లో జిల్లా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బుద్ధుడు, అశోకుడు, పూలే ఆశయాలను కొనసాగించాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడి సామేల్, దోమల కిరణ్, వీరన్న, రాము, శరత్‌బాబు పాల్గొన్నారు.

హెచ్ఐవీ స్క్రీనింగ్ పరీక్షలు చేయాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 20 : జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, పల్లె దవాఖానలో హెచ్ఐవీ స్క్రీనింగ్ టెస్టులు చేయాలని డీఎంహెచ్‌వో మురళీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత అన్ని ప్రాథమిక కేంద్రాల్లో ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం, వివిధ లైంగిక వ్యాధులకు సంబంధించి స్త్రీలకు కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు.

సీహెచ్‌సీలో డాక్టర్లను నియమించాలి

ప్రభుత్వ కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

గార్ల, సెప్టెంబర్ 20: మండల కేంద్రంలోని సీహెచ్‌సీలో పూర్తిస్థాయి డాక్టర్లను నియమించాలని వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ, ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టియానా జడ్ చోంగ్తూను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రాన్ని శుక్రవారం అందజేశారు. సత్యనారాయణపురంలోని సబ్‌స్టేషన్ సేవలను పునరుద్ధరించాలని ఇంధన శాఖ ప్రభుత్వ కార్యదర్శి డీ రోనాల్డ్ రోజ్‌ని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. వారు స్పందిస్తూ త్వరలోనే డాక్టర్లను నియమిస్తామని, సబ్‌స్టేషన్ సేవలు ప్రారంభిస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే వెంట గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

అదుపుతప్పి కారు బోల్తా

పల్టీ కొట్టిన కారు

చిన్న గూడూరు, సెప్టెంబర్ 20: అదుపు తప్పి కారు బోల్తా కొట్టిన ఘటన మండలంలోని పురుషోత్తమయగూడెం వద్ద శుక్రవారం తెల్లవారు జామున జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. హైదరాబాద్ నుంచి ఖమ్మం జిల్లా కారేపల్లికి వెళ్తున్న కారు పురుషోత్తమయగూడెం బ్రిడ్జి వద్ద కరకట్ట పైనుంచి కిందకి పల్టీ కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న నలుగురు స్వల్ప గాయాలయ్యాయి. పెనుప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

ఎరువులను ఎమ్మార్పీకే విక్రయించాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 20 : రైతులకు ఎరువులను ఎమ్మార్పీకే విక్రయించాలని మానుకోట డివిజన్ వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రైతువేదికలో విత్తన డీలర్లతో సమావేశాన్ని నిర్వహించారు. డీలర్లు విధిగా ఎరువు, పురుగులమందుల లైసెన్స్‌ను తప్పనిసరిగా ఉండాలన్నారు.

కునాయికుంట తండా రోడ్డును నిర్మించాలి

రోడ్డు నిర్మించాలని నిరసన తెలుపుతున్న తండావాసులు

నెల్లికుదురు, సెప్టెంబర్ 20: నెల్లికుదురు-తొర్రూరు ప్రధాన రహదారి ఆర్ అండ్‌బీ రోడ్డు నుంచి కునాయికుంట తండాకు రోడ్డు నిర్మించాలని బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ మదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తండాకు వెళ్లే రోడ్డుపై తండావాసులు నిరసన వ్యక్తంచేశారు. ఆయన మాట్లాడుతూ ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి తండా వరకు రోడ్డు నిర్మాణానికి ఐటీడీఏ ద్వారా రూ.80లక్షలు కేటాయించి 2023లో శిలాఫలకం వేసినప్పటికీ పనులు చేపట్టలేదని తెలిపారు. ఐటీడీఏ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్‌ను పలుమార్లు అడిగినా ఫలితం లేదన్నారు. దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నట్లు వాపోయారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు పనులు చేపట్టాలని కోరారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గంట సంజీవరెడ్డి

సంజీవరెడ్డి

కేసముద్రం, సెప్టెంబర్ 20: కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గంట సంజీవరెడ్డిని నియమిస్తూ మార్కెట్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్‌రావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మన్, వైస్ చైర్మన్, మరో 16 మంది డైరెక్టర్లను నియమించారు. వైస్ చైర్మన్‌గా పెద్దబోయిన అయిలయ్య, డైరెక్టర్లుగా సంకపల్లి నారాయణరెడ్డి, చింతకుంట్ల యాదగిరి, ఎండీ అయూబ్‌ఖాన్, భూక్య అనిత, గోపాల మధుసూదన్, ఆవుల శ్రీనివాస్, గడ్డం వెంకట్‌రెడ్డి, కాకి విజయ, కొట్టం రాము, గుగులోత్ వీరన్న, చిదురాల వసంతరావు, ఓలం రమేశ్, కేసముద్రం సింగిల్‌విండో చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్, కేసముద్రం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిని సభ్యులుగా నియమించారు. గంట సంజీవరెడ్డి గతంలో టీడీపీ ప్రభుత్వంలోనూ మార్కెట్ చైర్మన్‌గా పనిచేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న వెంకన్న

నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

గూడూరు, సెప్టెంబర్ 20: బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం బీఆర్ఎస్ స్థానిక కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షుడు చీదురు వెంకన్న, మాజీ మండలకో ఆప్షన్ సభ్యుడు రహీం శుక్రవారం తెలిపారు. పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శనివారం ఉదయం 10గంటలకు స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. మండల ప్రధాన కార్యదర్శి సురేందర్, సంపంగి రాంచందర్, రాములు, భూక్య సురేష్, కుమార్, వెంకన్న పాల్గొన్నారు.

తడిసిన మక్కలు

కేసముద్రం, సెప్టెంబర్ 20: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం కురిసిన వర్షానికి మక్కలు తడిశాయి. మక్కజొన్న పంట చేతికి రావడంతో రైతులు మార్కెట్‌కు తరలించి ఆరబోశారు. ఒక్కసారిగా వర్షం కురవడంతో మక్కలు తడిసిపోయాయి. కొంతమంది రైతులు మక్కలు కుప్ప చేసి టార్పాలిన్లు కప్పగా కింది నుంచి నీరు వెళ్లి తడిశాయి. సుమారు 800 బస్తాలు తడిశాయి.

మార్కెట్ ఆవరణలో తడిసిన మక్కలు

యువకుడి మృతి

కేసముద్రం, సెప్టెంబర్ 20: పురుగులమందు తాగి ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన శుక్రవారం జరిగింది. ఎస్సై మురళీధర్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొరుకొండపల్లికి చెందిన మాంకాల రాము(21) మద్యానికి బానిసయ్యాడు. జీవితంపై విరక్తి చెంది ఈనెల 15న ఎలుకలమందు తాగాడు. ఏరియా హాస్పిటల్‌కు తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. తండ్రి కిష్టయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఎంపీడీవోపై డిప్యూటీ సీవో ఫైర్

నర్సింహులపేట, సెప్టెంబర్20: ఎంపీడీవోపై డిప్యూటీ సీవో ఫైర్ అయినట్లు తెలుస్తోంది. డెంగ్యూ జ్వరాలపై కలెక్టర్ గురువారం కాన్ఫరెన్స్ నిర్వహించగా ఎంపీడీవో పాల్గొనలేదు. ఫోన్ కూడా లిఫ్ట్ చేయలేదు. కలెక్టర్ ఆదేశాల మేరకు డిప్యూటీ సీవో నర్మద ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మండలంలోని జయపురం పంచాయతీ పరిధి మూడేళ్ల పాపతోపాటు ఓ గర్భిణికి డెంగ్యూ జ్వరం రావడంపై ఆరా తీశారు. ఎంపీడీవో డాక్టర్ చైతన్య నుంచి వివరాలు సేకరించారు.

పోలీస్ వాహనాల నిర్వహణపై శ్రద్ధ వహించాలి

పరిశీలిస్తున్న ఏఎస్పీ చెన్నయ్య

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 20 : పోలీస్ స్టేషన్ వాహనాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అడిషనల్ ఎస్పీ చెన్నయ్య అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ వాహనాల పనితీరు, నిర్వహణపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పోలీస్ వాహనాలను ప్రజాసేవకే వినియోగించాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. వాహనాల కండిషన్ సక్రమంగా ఉండేలా డ్రైవర్లు చూసుకోవాలని ఆదేశించారు. పోలీస్ అధికారుల వాహనాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్ఐ సోములు ఉన్నారు.

ఆ గ్రామాలకు ఎన్నికలు నిర్వహించొచ్చు

- జుజ్జూరుతండా, బేగావత్‌తండా, మోద్గులగూడెంపై హైకోర్టు ఆదేశం
- ఎంపీడీవోకు కాపీ అందజేసిన మోద్గులగూడెం ప్రజలు

ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

కురవి, సెప్టెంబర్ 20: మండలంలోని మోద్గులగూడెం, జుజ్జూరుతండా, బేగావత్ తండా గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించొచ్చని హైకోర్టు తీర్పునిచ్చింది. మోద్గులగూడెం గ్రామానికి చెందిన శ్యామల శ్రీనివాస్ మాట్లాడుతూ ఐదేళ్లుగా మోద్గులగూడెం, జుజ్జూరుతండాల్లో ఎన్నికలు లేక గ్రామ పరిపాలన కుంటుపడిందన్నారు. మోద్గులగూడెం ఉమ్మడి గ్రామ పంచాయతీలో మోద్గులగూడెం, జుజ్జూరుతండా, బేగావత్ తండా, సునార్‌తండాలను కలిపి ఒకే గ్రామపంచాయతీగా ఉండేవి. కొత్త గ్రామపంచాయతీల సమయంలో జుజ్జూరుతండా, బేగావత్‌తండా, సునార్‌తండాలను కలిపి ఒక గ్రామపంచాయతీ చేయడంతో బేగావత్ తండా యువకులు హైకోర్టుకు వెళ్లారు. ఐదేళ్ల క్రితం జుజ్జూరు తండా, మోద్గులగూడెం గ్రామ ఎన్నికలు హైకోర్టు నిలిపివేసింది. తిరిగి ప్రజల అభీష్టం మేరకు జుజ్జూరుతండా, బేగావత్‌తండా, మోద్గులగూడెం మూడు గ్రామపంచాయతీలుగా ఏర్పడి సమస్య పరిష్కారం కావడంతో ఎన్నికలు నిర్వహించవచ్చని హైకోర్టు తీర్పునిచ్చింది. తీర్పు ప్రతిని ఎంపీడీవో వీరబాబుకు అందచేశారు. మూడు గ్రామాల ప్రజలు శ్యామల శ్రీనివాస్, గడేల భిక్షపతి, బేగావత్ రవి, కోడి రాములు, మాద మల్లయ్య, మాద శ్రీకాంత్, అడానియా సుమన్, కటారియా శ్రీను పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ విస్తృత సేవలు ప్రశంసనీయం

వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు రవిచంద్

బీసీతండా వద్ద బస్‌షెల్టర్‌ను ప్రారంభిస్తున్న వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఆర్.రవిచంద్రన్

తొర్రూరు/పెద్దవంగర, సెప్టెంబర్ 20: ప్రజల సంక్షేమం కోసం వాసవీ క్లబ్ చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఆర్.రవిచంద్రన్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వాసవీ క్లబ్ సిల్వర్ స్టార్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణ శివారు బీసీ తండా వద్ద రూ.లక్షా 20వేలతో నిర్మించిన బస్సు షెల్టర్, పెద్దవంగర మండలం బంగారుచెలిమి తండా స్టేజీ వద్ద వలిగొండ-తొర్రూరు రహదారిపై వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నల్ల హరిత్ జ్ఞాపకార్థం నల్ల ప్రశాంత్ సహకారంతో రూ.1.20లక్షలతో నిర్మించిన బస్సు షెల్టర్‌ను ప్రారంభించారు. తొర్రూరు పట్టణంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రూ.75వేల విలువైన టై, బెల్ట్‌లు, నోట్ పుస్తకాలు, ఆవు తాపురం పాఠశాలలో 150 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, కంపాస్‌బాక్సులు, నోట్‌బుక్స్ అందించారు. సాయి మల్టీ హాస్పిటల్, యతిరాజారావు పార్క్, ఎస్సీ కాలనీ పాఠశాలలో 10 సిమెంట్ బెంచీలు వితరణ చేశారు. బీసీ తండాలో 20 మంది పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. రూ.2.5లక్షల విలువైన సేవా కార్యక్రమాలు చేపట్టారు. వాసవీ క్లబ్ సభ్యులు సమాజంలోని ప్రజలకు విస్తృతమైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. తొలిసారిగా తొర్రూరుకు వచ్చిన సందర్భంగా ఆయన్ను శాలువా, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. జిల్లా గవర్నర్ గంప సాంబమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి వడియాల నూతన్‌కుమార్, కోశాధికారి నాగ భూషణం, జి.సత్యనారాయణ, వి.కిషోర్, రీజియన్ చైర్మన్ ప్రొద్దుటూరి గౌరిశంకర్, జోన్ చైర్మన్ మంచినీళ్ల నవీన్‌కుమార్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ గోపారపు రామ ఉపేందర్, సోమ రామ్మూర్తి, సిల్వర్ స్టార్ అన్నపూర్ణ వాసవీ క్లబ్ అధ్యక్షుడు మచ్చ సురేశ్, టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు మచ్చ సోమయ్య, వనితా క్లబ్ అధ్యక్షురాలు దారం గాయత్రి, ఛత్రపతి యూత్ అధ్యక్షులు సాయితే అఖిల్, నిఖిల్, రాంబాబు, బిజ్జాల వెంకటరమణ, సీహెచ్.రాము, చీరాల రవి, వాసు, వాసవీక్లబ్ ప్రతినిధులు సురేష్, విశ్వప్రసాద్, శ్రీనివాస్, శ్రావణ్, నాగేశ్వరరావు, శంకర్, శ్రీధర్, సుధాకర్, ప్రకాశ్, వెంకన్న, మధు పాల్గొన్నారు.

ఓపెన్ ఎగ్జామ్ పకడ్బందీగా నిర్వహించాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 20 : అక్టోబర్ 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు జరిగే ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ ఓపెన్ పరీక్షలకు పదో తరగతిలో 247 మంది, ఇంటర్‌లో 290 మంది విద్యార్థులు హాజరవుతారని, పట్టణంలో జడ్పీ బాలికల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సెంటర్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. డీఈవో రాజేశ్వర్, పలు మండల అధికారులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీవో ఎస్సీ హాస్టల్ తనిఖీ

నర్సింహులపేట, సెప్టెంబర్ 20: మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్, పాఠశాలలో డిప్యూటీ సీవో నర్మద శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ, వంట గది, హాస్టల్ గదులను పరిశీలించారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలపై, హాస్టల్స్, పాఠశాలలు, గ్రామాల్లో ఎంపీడీవో, తహసీల్దార్లు తనిఖీలు నిర్వహించాలన్నారు. తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో మాధవి, వైద్యాధికారి చైతన్య, ఎంపీవో యాకయ్య ఉన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

నర్సింహులపేట, సెప్టెంబర్ 20: మండలంలోని ఆదర్శ మహిళా సమాఖ్యలో సీసీ గుగులోత్ భీముడు శుక్రవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చచేశారు. తన కుమారుడు చంద్రకాంత్ జయంతి సందర్భంగా అతడి జ్ఞాపకార్థం ఎంపీపీఎస్‌లోని 100 మంది విద్యార్థులకు ప్లేట్లు అందించారు. భీముడు దంపతులను హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి సన్మానించారు. ఏఎస్సై వెంకన్న, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

స్కూల్ విద్యార్థులకు వెజ్ బిర్యానీ

డోర్నకల్, సెప్టెంబరు 20: మన్నెగూడెం జడ్పీ స్కూల్‌లో హిందీ టీచర్ లక్ష్మి శిష్యురాలు, దాత కల్పన సహకారంతో శుక్రవారం విద్యార్థులకు కూరగాయాలతో బిర్యానీ పెట్టారు. హెచ్ఎం డాక్టర్ విత్తనాల సుధాకర్ మాట్లాడుతూ చిన్నప్పుడు చదువుకున్న పాఠశాలను ఎప్పుడూ మరవొద్దన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

దంతాలపల్లి, సెప్టెంబర్ 20: తొర్రూర్ టీచర్స్ లయన్స్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. మండలంలోని దాట్ల జడ్పీ స్కూల్‌లో పనిచేస్తున్న జంగ అపర్ణ, దంతాలపల్లి ఎంపీపీఎస్‌లో పనిచేస్తున్న ఎర్రబోయిన కుమారస్వామి ఎంపికవగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు చింతల సురేష్, ప్రధాన కార్యదర్శి వెల్దే సురేష్, కోశాధికారి ఎద్దు వెంకన్న, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు రాగిరి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి గొడిశాల రఘు, గుర్రం వెంకన్న, మధుకర్‌రెడ్డి, రాంబాబు, ప్రవీణ్‌రెడ్డి, నగేష్, యాకన్న, యాకమల్లయ్య, విజయ్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై డీపీవోకు ఫిర్యాదు

కురవి(సీరోలు), సెప్టెంబర్ 20: సీరోలు మండలం చింతపల్లి గ్రామ కార్యదర్శి రమ్యశ్రీ అవినీతి ఆరోపణలపై చింతపల్లికి చెందిన యువకుడు జెర్రిపోతుల మహేశ్ శుక్రవారం డీపీవో హరిప్రసాద్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఇష్టానుసారంగా విధులు నిర్వర్తిస్తూ నిధులను దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. అవినీతిపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

కేసముద్రం, సెప్టెంబర్ 20: మండలంలోని కోరుకొండపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పీడీఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు బర్త్ డే సందర్భంగా శుక్రవారం నోట్ పుస్తకాలు, పెన్నులు, వాటర్ బాటిల్స్ అందించారు. పీడీఎస్ఎస్ అధ్యక్షుడు బనిశెట్టి వెంకటేశ్, మూల భూలోక్‌రెడ్డి, సట్ల శ్రీనివాస్, మేడి ఉపేందర్, వెంకటేశ్వర్లు, దూడయ్య, మాంకాల సారయ్య, మన్నెం శ్రీహరి, శ్రీధర్, ఉపాధ్యాయులు రాజన్న, శ్రీనివాస్, రఘుప్రసాద్ ఉన్నారు.

చట్ట ప్రకారం స్కానింగ్ చేయాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 20 : స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు చట్ట ప్రకారం స్కానింగ్ చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి మురళీధర్